పెద్దపల్లి
నియోజకవర్గం

ప్రజల మాట
ప్రగతి బాట

ntnews.com
నమస్తే తెలంగాణ
శుక్రవారం 27 అక్టోబర్ 2023




పెద్దపల్లి: ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి


సుల్తానాబాద్ : దాసరి పుష్పలతారెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కాల్వశ్రీరాంపూర్: పందిల్ల లో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న దాసరి ప్రశాంత్‌రెడ్డి

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కర పత్రాలు పంపిణీ, ఇంటింటా ప్రచారం

పెద్దపల్లి, అక్టోబర్27: బీఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చేసి ఓటు అడుగుతున్నామని, ఏం చేయని, చేయలేని కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అభివృద్ధిలో వెనుకబడి పోతామని హెచ్చరించారు. పెద్దపల్లి 27వ వార్డులో కౌన్సిలర్ వునుకొండ సుజాత సునీల్, 33వ వార్డులో బీఆర్ఎస్ నాయకులతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. అభివృద్ధిని వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. 2014 నుంచి ఇప్పటి వరకు పట్టణంలో చేసిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యాక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు మొబిన్, సాబీర్ ఖాన్, బెక్కం ప్రశాంత్, కే శ్రీధర్, తబ్రేజ్, గండు రంగయ్యా, శ్రీకాంత్ చొప్పరి అన్వేష్, చొప్పరి వంశీ, పెంచాల శ్రీధర్, కుంభం సంతోష్, వేల్పుల లక్ష్మీనారాయణ, భూతగడ్డ అజయ్, నరేశ్, బైరం నట్‌రాజ్, కమటం శ్రీధర్, రిజ్వాన్, వెంకట్, సతీశ్, జాహెద్, నరేశ్ పాల్గొన్నారు

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 26: మండలంలోని రాఘవాపూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్ ఆధ్వర్యంలో నాయకులు తాడిచెట్టి శ్రీకాంత్, అంతగిరి కొమురయ్యా, బొడ్డు చంద్రయ్యా యాదవ్, ఒడ్నాల శంకర్, ఎనుగుల మల్లయ్యా, ఎనుగుల సదయ్యా, మారేడుగొండలో కన్నం జయ్ ఆధ్వర్యంలో నాయకులు మద్దెల పోచాలు యాదవ్, బోగం శ్రీనివాస్, బొంపల్లిలో మాజీ సర్పంచ్ కడారి కొమురేష్ ఆధ్వర్యంలో బండారి భూమయ్యా, గుర్రాల వీరేశం, నవీన్‌రెడ్డి, అరికిల్ల అంజయ్యా, సంటి హరీశ్, అరికిల్ల లింగయ్యా, సంకరి శంకరయ్యా, అరికిల్ల సాగర్, కనుకరాజు, అరికిల్ల లక్ష్మయ్యా, అందుగులపల్లిలో ఎంపీటీసీ పందిల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో నాయకులు కారె శ్రీనివాస్ యాదవ్, పుల్లూరి స్వామి, దామ సదయ్యా, ముత్తారంలో సర్పంచ్ ఎద్దు కుమారస్వామి ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ చెల్కల సంపత్, నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. దాసరి మనోహర్‌రెడ్డిని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

**హ్యాట్రిక్ సాధించాలి**

సుల్తానాబాద్, అక్టోబర్ 26 : దాసరి మనోహర్‌రెడ్డిని మూడోసారి గెలిపించాలని హ్యాట్రిక్ సాధించాలని దాసరి సతీమణి దాసరి పుష్పలతారెడ్డి కోరారు. సుల్తానాబాద్‌లోని 6, 7వ వార్డుల్లో ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ముత్యం సునీతారమేశ్, పారుపెల్లి గుణపతి, కౌన్సిలర్లు కూకట్ల గోపి, రెవెల్లి తిరుపతి, అనుమాల అరుణబాపురావు, పారుపెల్లి జ్ఞానేశ్వరి, గుర్రాల శ్రీనివాస్, సూరశ్యాం, గొట్టం మహేశ్, తిప్పారపు దయాకర్, ఎల్‌రావు, ఏపీ మధ, నీతారెడ్డి, గెల్లు ముత్యాలు, మియ్యాపురం శ్రీనివాస్, నరేశ్, అమ్ముల భూమయ్యా, గెల్లు మనోహర్, వాహిద్, కనవేని సతీశ్ పాల్గొన్నారు.

**జూలపల్లి మండలంలో..**

జూలపల్లి, అక్టోబర్ 18 : మండలంలోని కుమ్మరికుంట, కీచులాటపల్లిలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. మహిళలకు బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల హామీల కరపత్రాలు అందజేస్తూ ఓటర్లకు వివరించారు. ఇక్కడ సర్పంచ్ మేచినేని సంతోష్ రావు, కొత్త శకుంతల, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కొత్త శ్రీధర్, మెండె ఓదెలు, నాయకులు కొత్త రవీందర్, కొప్పుల అజిత్, నల్లతీగల సతీశ్, ఆవుల గోపాల్ పాల్గొన్నారు.

**గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం**

సుల్తానాబాద్‌రూరల్,అక్టోబర్26: మండలంలోని మంచరామి, కనుకుల, తొగర్రాయి, గట్టెపల్లి, కదంబాపూర్, నీరుకుళ్ల, భూపతిపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల రామారావు, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్‌రావు, వైస్ ఎంపీపీ కోట స్వప్న-రాంరెడ్డి, సర్పంచులు రాజమల్లు, పోలు అంజయ్యా, కర్క తిరుమల-శంకర్ రెడ్డి, కోలిపాక అరుణజ్యోతి-పెద్దన్న, కోడెం సురేఖ-అజయ్, కోటగిరి విజేందర్‌గౌడ్, నాయకులు రాజ మల్లయ్యా, పురేళ్ల శ్రీనివాస్‌గౌడ్, క్యాదసి చంద్రమౌళి, భూమేశ కుమార్, పోచమల్లు, ఆయా గ్రామా ల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

**హోరెత్తిన ప్రచారం..**

ఎలిగేడు, అక్టోబర్ 26: మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం హోరెత్తింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, సర్పంచుల మండల ఫోరం అధ్యక్షుడు మాడ కొండాల్‌రెడ్డి, సర్పంచులు పెద్దోల్ల అయిలయ్యా, దేవరనేని ప్రభావతి, రాచర్ల కొండయ్యారాజా, గోపు విజేందర్‌రెడ్డి, చిలుముల సౌమ్య పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ హయాంలోనే సంక్షేమ పథకాలు**

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్26: బీఆర్ఎస్ హయాంలోనే ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పందిల్ల లో గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు


జూలపల్లి : ప్రచారం చేస్తున్న ఎంపీపీ రమాదేవి, నాయకులు


సుల్తానాబాద్ రూరల్ : ప్రచారం చేస్తున్న పూరెళ్ల శ్రీనివాస్‌గౌడ్


పెద్దపల్లి రూరల్ : బొంపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వివరించారు. పెద్దపల్లిలో గులాబీ జెండా ఎగిరేలా ఆశీర్వ దించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, సర్పంచ్ దాసరి లావణ్యారమేశ్, మాజీ సర్పంచ్ మిట్టపెల్లి కొమురయ్యా, యూత్ అధ్యక్షుడు నూనేటి కుమార్, నాయకులు జిన్న రాంచంద్రారెడ్డి, ధర్మల రవి, కందుల సదానందం, బొల్లి ప్రేమ్‌కుమార్, పైడి, కుమార్, తీగల నాగరాజు, పోతరవేన రాజయ్యా, దబ్బెట శ్రీకాంత్, వీరస్వామి, రేవెళ్లి చెంద్రయ్యా, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి

- అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్

పెద్దపల్లి, అక్టోబర్ 26: వానకాలం సీజన్ ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్, సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రా ల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో వ్యవసాయ అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు, రవాణా కాంట్రాక్టర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు లోబడి కొనుగోలు చేయాలని. కలెక్టర్ (సివిల్ సప్లైస్) నుంచి కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని స్పష్టం చేశారు. లారీలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, దిగుమతి అయిన వెంటనే ఆన్‌లైన్ ఓపీఎంఎస్‌లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. రవాణా కాంట్రాక్టర్లు అవసరానికి సరిపడా వాహనాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇక్కడ పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, డీఆర్‌డీవో శ్రీధర్, జిల్లా సహకార మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ కుమార్, డీఏవో దోమ ఆదిరెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై అవగాహన

జూలపల్లి, అక్టోబర్ 26 : రానున్న అసెంబ్లీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు మండల కేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం అధికారులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పోలింగ్ స్టేషన్ల వారీగా 80 ఏండ్లు దాటిన ఓటర్లు, పీడబ్ల్యూడీ ఓటర్లను గుర్తించి 12డీ ఫారాలు ఇవ్వడం, పోలింగ్ స్టేషన్లకు చేరుకోని ఓటర్లకు 12డీ సేకరించాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ఇక్కడ తాసిల్దార్ బషీరొద్దీన్, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, ఏవో ప్రత్యూష, డీటీ అబుబాకర్, ఎంపీవో కిరణ్, ఏఈ సుమలత, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు చేయూత

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 26: మండలంలోని కొత్తపల్లిలో అమ్మానాన్నలను కోల్పోయి అనాథలుగా మారిన ఇద్దరు అమ్మాయిల దీనస్థితికి ఉపాధ్యాయులు చలించారు. మానవతా దృక్పథంతో స్పందించి స్నేహితులతో కలిసి రూ.15 వేలు జమచేశారు. ఆరేళ్ల క్రితం తండ్రి కలవేన రాజయ్యా మరణించగా తల్లి రజిత ఈ నెల 5న మృతి చెందింద. ఐటీఐ ఎలక్ట్రిషియన్ పూర్తి చేసిన అక్షయ, కొత్తపల్లి పాఠశాలలో 9 వతరగతి చదువుతున్న శ్రీ విద్య అనాథలుగా మారారు. దీంతో కొత్తపల్లి పాఠశాల హెచ్‌ఎం కిషన్‌రెడ్డి ఈ విషయాన్ని తన స్నేహితులకు చెప్పారు. స్పందించిన హెచ్‌ఎం స్నేహితులు శేఖర్, సమ్మిరెడ్డి, సురేందర్, వెంకట్, రజినీల నుంచి పోగు చేసిన రూ.15 వేలను గురువారం అక్షయ, శ్రీవిద్యలకు అందజేశారు.

## పాఠశాలల్లో సీఎం అల్పాహారం ప్రారంభం

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్26: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహార పథకాన్ని మండలంలోని గంగారంలో డీఈవో మాధవి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో రాజయ్యా, హెచ్‌ఎం లు మల్లారెడ్డి, ముంజాల హరికృష్ణ, సీఆర్‌పీ కుమారస్వామి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 26: పెద్దపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సీఎం అల్పాహారం కార్యక్రమాన్ని ఎంఈవో సురేందర్‌కుమార్ ప్రారంభించారు.

ధర్మారం,అక్టోబర్26: మండలంలోని దొంగ తుర్తి, మర్రిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో సీఎం అల్పాహారం కార్యక్రమాన్ని ఎంఈవో పినుమల్ల ఛాయాదేవి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం అనురాధ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పిల్లలమర్రి సత్తయ్యా, మురళి కృష్ణ, ఉపాధ్యాయులు స్వప్న, మధ్యాహ్న భోజన వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓదెల, అక్టోబర్ 26: ఓదెల మల్లికార్జున నగర్ ప్రాథమిక పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహారం కార్యక్రమాన్ని డీఈవో మాధవి ప్రారంభించారు. అలాగే పలు పాఠశాలల్లో హెచ్‌ఎంలు అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంఈవో ఆరెపల్లి రాజయ్యా, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పద్మ, రమేష్, సాంబయ్యా, సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కాల్వశ్రీరాంపూర్ : టిఫిన్ వడ్డిస్తున్న డీఈవో మాధవి